ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet
Edition
బుధవారం 7 జనవరి 2026 www.prajaswaramdailly.com 1 PM

# రామ్‌లీలా మైదాన్ ప్రాంతంలో ఉద్రిక్తత

**సయ్యద్ ఫైజ్ ఎలాహి మసీదు సమీపంలో కూల్చివేతలు**

**అధికారులపై రాళ్లదాడి**

**భాష్పవాయు గోళాలు ప్రయోగించిన పోలీసులు**




**ఢిల్లీ, ప్రజాస్వరం**
ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్ ప్రాంతంలో మున్సిపల్ అధికారులు చేపట్టిన ఆక్రమణల కూల్చివేత ఉద్రిక్తతలకు దారితీశాయి. తుర్క్‌మన్ గేట్ వద్ద ఉన్న సయ్యద్‌ఫైజ్ ఎలాహి మసీదు, శ్మశాన వాటికకు అనుకుని ఉన్న భూమిలో కూల్చివేతలు చేపట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళనకారులు రాళ్లురువ్వారు. ఈ దాడుల్లో ఐదుగురు పోలీసులు గాయపడ్డారు. ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కూల్చివేత చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో 100 నుంచి 150 మంది ఆందోళనకారులు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. వారిలో చాలా మంది అధికారులు నచ్చజెప్పడంతో వెనుదిరిగారు. అయితే కొందరు మాత్రం రాళ్ల దాడికి తెగబడ్డారు. ఆ గుంపును చెదరగొట్టడానికి పోలీసులు భాష్పవాయు గోళాలను ప్రయోగించారు. గాయపడ్డ పోలీసులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

# టికెట్ ధరలు,బెనిఫిట్ షోల కోసం.. పిటిషన్ల పై విచారణ

**హైదరాబాద్, ప్రజాస్వరం**
టికెట్ ధరల పెంపు, బెనిఫిట్ షోల కోసం 'ది రాజాసాబ్ ', 'మన శంకరవర ప్రసాద్ గారు' చిత్ర నిర్మాతలు దాఖలు చేసిన వేర్వేరు పిటిషన్లపై ధర్మాసనం విచారణ చేపట్టింది. చిత్ర నిర్మాతల తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తున్నారు. చిత్ర బృందాలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. గతంలో 'ఓజీ', 'అఖండ 2' చిత్రాల విడుదల సమయంలో టికెట్ ధరల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతించొద్దని హోంశాఖను సింగిల్ బెంచ్ ఆదేశించింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల అనుమతి కోసం చిత్ర నిర్మాతలు అప్పీలు చేశారు. ఆ ఉత్తర్వులను సస్పెండ్ చేయాలని కోరారు.

**నిర్మాతలకు హైకోర్టులో ఊరట**

'మన శంకరవరప్రసాద్ గారు', 'రాజాసాబ్' నిర్మాతలకు హైకోర్టులో ఊరట లభించింది. నిర్మాత వినతులపై నిర్ణయం తీసుకోవాలని హోం సెక్రటరీకి ఆదేశించింది. గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు 'ఓజీ', 'పుష్ప-2', 'గేమ్ ఛేంజర్'కు మాత్రమే వర్తిస్తాయని డివిజన్ బెంచ్ పేర్కొంది.





# రూ.28 కోట్ల జీఎస్టీ ఎగవేత కేసు.. నాంపల్లి కోర్టులో సునీల్ కుమార్

**హైదరాబాద్ , ప్రజాస్వరం**
సునీల్ కుమార్‌ను నాంపల్లి కోర్టులో జీఎస్టీ అధికారులు హాజరుపరిచారు. రూ.28 కోట్ల జీఎస్టీ ఎగవేత కేసులో కాంగ్రెస్ నాయకుడు, ఆరెంజ్ ట్రావెల్స్ ఎండీ సునీల్ కుమార్ ను అరెస్ట్ చేశారు. మూడు నెలల గడువు ముగిసినా జీఎస్టీ చెల్లించకపోవడంతో, 2017 జీఎస్టీ చట్టం కింద సునీల్ కుమార్‌ను డీజీజీఐ అధికారులు అరెస్టు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జీఎస్టీ ఎగవేస్తున్న వ్యాపారవేత్తలపై చర్యలు తీసుకునేందుకు విస్తృత స్థాయి తనిఖీలు చేస్తున్నారు.

# 26 మంది మావోయిస్టులు లొంగుబాటు

## 13 మందిపై 64 లక్షల రివార్డు

### మావోయిస్టుల్లో ఏడుగురు మహిళలు



**ఛత్తీస్ గఢ్, ప్రజాస్వరం**

మరో 26 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో 26 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో 13 మంది మావోయిస్టులపై రూ.64లక్షల రివార్డు ఉందని పోలీసులు తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఏడుగురు మహిళలు ఉన్నట్లు చెప్పారు.

# అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలి మృతి

**గజ్వేల్/కొండపాక జనవరి 07 ప్రజాస్వరం**

కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో రాములమ్మ (60 )ను అనుమానాస్పద స్థితిలో చనిపోయినదని స్థానికులు తెలిపారు. హైవే రోడ్డు పక్కన చిన్న హోటల్ నడుపుకుంటూ జీవనం కొనసాగుతుంది.నిన్న సాయంత్రం మీగతాజీవిగా కనిపించిన రాములమ్మను స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీం తో ఆధారాలను సేకరిస్తున్నారు.



# కొండలరావు, సందీప్ రావులకు సిట్ నోటీసులు

**ఇవాళ జూబ్లీహిల్స్ పీఎస్లో విచారణ**

**హైదరాబాద్ , ప్రజాస్వరం**
ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రి కొండలరావు, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కొడుకు సందీప్ రావు లకు సిట్ నోటీసులు ఇచ్చింది. ఇవాళ మధ్యాహ్నం ఒంటి గంటకు జూబ్లీహిల్స్ పీఎస్ లో విచారణకు రావాలని నోటీసులో పేర్కొన్నది.




# తాండూరులో నకిలీ సర్టిఫికెట్ల తయారీ గుట్టురట్టు

**హైదరాబాద్ , ప్రజాస్వరం**
వికారాబాద్ జిల్లా తాండూరులో నకిలీ సర్టిఫికెట్ల తయారీ గుట్టురట్టయ్యింది. ఇంటర్నెట్ సెంటర్ నడుపుతూ పలు మండలాల్లో ఏజెంట్లను నిందితుడు ప్రవీణ్ కుమార్ పెట్టుకున్నాడు. భూములకు సంబంధించిన నకిలీ ఈసీలు తయారుచేశాడు. ఆన్ లైన్ లో ఒరిజినల్ సర్టిఫికెట్లు డౌన్ లోడ్ చేసి ఫొటోషాప్ ద్వారా నకిలీ జనన, మరణ ధ్రువీకరణ పత్రాల తయారీ చేస్తున్నాడు. ప్రస్తుతం నిందితుడు ప్రవీణ్ కుమార్ పోలీసుల అదుపులో ఉన్నాడు.



# ఉజ్వల ఉచిత గ్యాస్ పంపిణీ

**మాసాయిపేట ప్రతినిధి శివకుమార్ గౌడ్ జనవరి 08 ( ప్రజాస్వరం)**
మండల కేంద్రంలో బుధవారం నాడు వెల్దుర్తి ఎస్వీఆర్ ఇండియన్ గ్యాస్ వారి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్ లు పంపిణీ కార్యక్రమాన్ని చేశారు. మాసాయిపేట గ్రామపంచాయతీ పరిధిలో 120 గ్యాస్ లు ఉచితంగా పంపిణీ చేసినట్లు వెల్దుర్తి ఎస్వీఆర్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వారు తెలిపారు. ఈ సందర్భంగా ఇండియన్ గ్యాస్ గ్యాస్ సిలిండర్లను మాసాయిపేట సర్పంచ్ ఫోరం అధ్యక్షులు సర్పంచ్ల ఫోరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సర్పంచ్ వీరన్నగారి కృష్ణారెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేష్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ నాగిరెడ్డి, మాజీ డైరెక్టర్ ఉదండపురం నరసింహులు, మాజీ ఎంపీటీసీ చెరుకు సిద్ధరాములు గౌడ్, వార్డ్ మెంబర్ రమేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుముక్క దశరథ లబ్ధిదారులు పాల్గొన్నారు.




కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్, హాట్ ఎయిర్ బెలూన్ షో, డ్రోన్ షో కి సంబంధించిన పోస్టర్ ను మంత్రి జూపల్లి కృష్ణారావు, అధికారులు బుధ వారం ఆవిష్క రించారు.
(హైదరాబాద్ , ప్రజాస్వరం)

# చికిత్స కంటే నివారణే ముఖ్యం

**వీధి కుక్కల తరలింపు అంశంపై సుప్రీం ధర్మాసనం**

**ఢిల్లీ, ప్రజాస్వరం**



వీధి కుక్కల తరలింపు అంశంపై మరోసారి సుప్రీం విచారణ చేపట్టింది. కరిచేందుకు సిద్ధమైన కుక్క ప్రవర్తనను ముందుగా ఊహించలేమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. చికిత్స కంటే నివారణే ముఖ్యమని పేర్కొంది. విక్రమ్ నాథ్, సందీప్ మెహతా, ఎన్వీ అంజరియాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.

# ఐబొమ్మ రవి బెయిల్ పిటిషన్ల కొట్టివేత

**హైదరాబాద్, ప్రజాస్వరం**



'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవి బెయిల్ పిటిషన్లను నాంపల్లి కోర్టు కొట్టివేసింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఐదు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని రవి కోర్టును ఆశ్రయించాడు. కేసు ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉందని పోలీసులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అతడికి విదేశాల్లో పౌరసత్వం ఉందని.. బెయిల్ ఇస్తే దేశం దాటి వెళ్లిపోయే అవకాశం ఉందని తెలిపారు. విచారణ జరిపిన న్యాయస్థానం రవి బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది.